https://instastoryviewer.net/ https://instagramvideodownloader.net/ https://snapfrom.com

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

జోడో యాత్రకు బ్రేకులు

అసోంలో బతద్రవ సత్ర ఆలయ దర్శనానికి రాహుల్‌కు అనుమతి నిరాకరణ

వెళ్లకుండా అడ్డుకున్న యంత్రాంగం

పాదయాత్ర, సమావేశానికీ ఆటంకం

పార్టీ శ్రేణులతో కలసి రాహుల్ ధర్నా

ఆలయానికి ఎవరెవరు వెళ్లాలో మోదీ నిర్ణయిస్తున్నారంటూ ధ్వజం

న్యూఢిల్లీ, జనవరి 22: భారత్ జోడో న్యాయ్ యాత్రలో భాగంగా అసోంలో పర్యటిస్తున్న కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి ఆటంకాలు ఎదురయ్యాయి. సోమవారం ఉదయం బతద్రవ సత్ర ఆలయ సందర్శనకు వెళ్తున్న రాహుల్‌ను అధికారులు అడ్డుకున్నారు. ఆ తర్వాత కొన్ని గంటలకే మోరేగావ్ జిల్లాలో రాహుల్ పాదయాత్రను, వీధి సమావేశాన్ని నిలిపివేయాలని ఆ జిల్లా యంత్రాంగం సూచించింది. జిల్లాలో

మిగతా 13వ పేజీలో...

మంగళవారం | 23-1-2024 | పేజీలు: 14 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 20 సంచిక (Issue) : 195 | శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, హేమంతరుతువు, పుష్యమాసం, శుక్లపక్షం; తిథి: త్రయోదశి రా. 8.41 తదుపరి చతుర్దశి; నక్షత్రం: ఆర్ద్ర తె. 6.27 తదుపరి పునర్వసు; వర్జ్యం: మ.1.53-3.35; దుర్ముహూర్తం: ఉ.9.07-9.51, రా.10.15-11.05; అమృతఘడియలు: రా.7.50-9.32; రాహుకాలం: మ.3.00-4.30; సూర్యోదయం: 6.53; సూర్యాస్తమయం: 6.02 | నిజామాబాద్ సిటీ*

Nizamabad | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda and Bengaluru

రామయ్యా.. వచ్చాడయ్యా..

5 శతాబ్దాల తర్వాత సొంత గూటికి శ్రీరాముడు

- అయోధ్యలో ఆవిష్కృతమైన ఆధ్యాత్మిక అద్భుతం
- సాకేతపురిలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ
- కళ్లకు కట్టిన వస్త్రం తీసి.. కాటుక దిద్ది.. అద్దం చూపి
- నరేంద్ర మోదీ చేతుల మీదుగా చారిత్రక మహోత్సవం
- తొలి హారతి ఇచ్చి దర్శనం చేసుకున్న ప్రధాని మోదీ
- అభిజిత్ లగ్నంలో 84 సెకన్లపాటు కొనసాగిన క్రతువు
- గర్భగుడిలో యోగి, ఆనందీ, మోహన్ భాగవత్ కూడా
- తర్వాత శివుడికి అభిషేకం, జటాయు విగ్రహావిష్కరణ
- రామ మందిర నిర్మాణ కార్మికులకు మోదీ సత్కారం
- 8000 మందికిపైగా అతిథులు కార్యక్రమానికి హాజరు

దాదాపు నాలుగు దశాబ్దాల కిందట దేశవ్యాప్తంగా కోట్లాదిమంది రామ భక్తులు అయోధ్యలో రామాలయ నిర్మాణానికి ఇటుకలు పంపించారు గుర్తుందా!? ఆ ఇటుకలు ఎప్పుడో మట్టిలో కలిసి పోయాయి! కానీ, ఆ సంకల్పం ఇప్పుడు దివ్య, నవ్య, భవ్య రామ మందిరంగా కళ్ల ముందు సాక్షాత్కరించింది!

రాముడి వనవాసం 14 ఏళ్లే! కానీ, అయోధ్యలో శ్రీరాముడికి మందిరం నిర్మించాలన్న హిందువుల పోరాటానికి మాత్రం 500 ఏళ్లు! ఐదు శతాబ్దాల ఆ ఉద్యమం దైవత్వం ఉట్టిపడే ప్రసన్న బాల రాముడి రూపంలో ఇప్పుడు ఫలించింది!

అయోధ్య, జనవరి 22: మనం జీవించి ఉండగా ఈ జన్మలో కళ్ల జూస్తామా!? అని ఎంతోమంది భారతీయులు ఆకాంక్షించిన అద్భుతం అయోధ్యలో ఆవిష్కృతమైంది! అక్కడ రామ మందిరం నిర్మించాలన్న హిందువుల కల సాకారమైంది! టెంట్‌లో ఉన్న రాముడు మందిరంలోకి రావాలన్న రామ భక్తుల ఆకాంక్ష ఫలించింది! భారత రాజకీయ, ఆధ్యాత్మిక చరిత్రలోనే మహోన్నత ఘట్టానికి శ్రీకారం చుట్టుకుంది! అయోధ్యలో దాదాపు 8000 మంది అతిథులు; ప్రపంచవ్యాప్తంగా టీవీ తెరలపై కోట్లాది మంది భారతీయులు భక్తి తన్మయత్వంతో చూస్తుండగా సాకేతపురిలో కొత్తగా నిర్మించిన ఆలయంలో 51 అంగుళాల(4.25 అడుగుల) బాల రాముడు కొలువుదీరాడు! ప్రధాని మోదీ చేతుల మీదుగా రామయ్య ప్రాణ ప్రతిష్ఠ వేడుక సోమవారం అభిజిత్ లగ్నంలో అంగరంగ వైభవంగా జరిగింది. వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ మధ్యాహ్నం 12 గంటలకు ప్రాణ ప్రతిష్ఠ క్రతువు ప్రారంభమైంది. తొలుత ప్రధాని మోదీ

మిగతా 11వ పేజీలో...



బాలరాముడికి పట్టు వస్త్రాలు, వెండి ఛత్రం తీసుకెళ్తున్న ప్రధాని నరేంద్ర మోదీ

6 ఇప్పుడు ఈ భూమ్మీద అత్యంత అదృష్టవంతుడిని నేనే. నా పూర్వీకులు, కుటుంబ సభ్యులతోపాటు ఆ శ్రీరాముడి ఆశీస్సులు ఎల్లప్పుడూ నాతోనే ఉంటాయి. - బాలరాముడి విగ్రహ రూపశిల్పి అరుణ్ యోగిరాజ్

రామాలయ ప్రతిష్ఠ.. నవ శకానికి శ్రీకారం
పురోగామి భారతానికి నిదర్శనం
రాముడు ఇక టెంట్లో ఉండక్కర్లేదు
అద్భుత ఆలయంలో నివసిస్తాడు
శబరి, గుహుడు, ఉడుత, జటాయువు జీవితాలే మార్గదర్శకం
కృషి చిన్నదైనా, పెద్దదైనా.. దానికంటూ ప్రత్యేకత ఉంటుంది
అయోధ్యలో ప్రధాని మోదీ ఉద్ఘాటన

అయోధ్యలో ఇక కర్ఫ్యూలుండవు 12
కాల్పుల మోతలు వినిపించవు
అంతా రామోత్సవమే: యోగి

ప్రపంచవ్యాప్తంగా సంబరాలు
న్యూయార్క్‌లోని ప్రఖ్యాత టైమ్‌స్క్వేర్ వద్ద లడ్డూల పంపిణీ
మార్చి 25 నుంచి అమెరికా, కెనడాల్లో వీహెచ్‌పీ రథయాత్ర 3

అయోధ్య రామోత్సవంలో బాబు, పవన్, చిరంజీవి
వారిని పలకరించిన ప్రధాని 12

నేటి నుంచి అందరికీ దర్శనం
ఉదయం 7 గంటల నుంచి 11.30, మ. 2 నుంచి రాత్రి 7 గంటల దాకా

మేడిగడ్డ మేడిపండే!

బ్యారేజీకి రూ.3,625 కోట్లు అవినీతితో 3200 కోట్లు వృథా 32 మంది అధికారులకు పాత్ర బ్యారేజీ నిండా సమస్యలే..! రిపేరు చేసినా నిరుపయోగమే విజిలెన్స్ ప్రాథమిక అంచనా త్వరలోనే మధ్యంతర నివేదిక మరమ్మతులకు 500 కోట్లకు పైనే అంచనా వేసిన నిర్మాణ సంస్థ

హైదరాబాద్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతితో రూ.3,200 కోట్లు వృథా అయినట్లు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ప్రాథమిక అంచనాకు వచ్చింది. ఈ వ్యవహారంలో 32 మంది అధికారుల పాత్ర ఉందని నిర్ధారించింది. తొలుత మరిన్ని బ్లాకుల్లో సమస్యలున్నట్లు ప్రాథమిక అంచనాకు వచ్చినా.. ఇప్పుడు బ్యారేజీ మొత్తం సమస్యలున్నట్లు తేల్చింది. మరమ్మతులు చేసినా నిరుపయోగమేనని విజిలెన్స్ భావిస్తోంది. ఈ మేరకు ప్రభుత్వానికి త్వరలో మధ్యంతర నివేదికను అందజేసేందుకు సిద్ధమైంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడంపై విజిలెన్స్ విచారణకు ఈ నెల 7న ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాతి రోజు నుంచే విజిలెన్స్ అధికారులు బృందాలుగా విడిపోయి, విచారణను వేగవంతం చేశారు. ఈ నెల 9న రాష్ట్రవ్యాప్తంగా 10 ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. 45 కేటగిరీల్లో సమాచారాన్ని నీటిపారుదల శాఖ అధికారుల నుంచి సేకరించారు. హైదరాబాద్‌లో ప్రధానంగా ఈఎన్‌సీ(జనరల్) నేతృత్వంలోని ప్రాజెక్టు అండ్ మానిటరింగ్ (పీ అండ్ ఎం) విభాగం, నీటిపారుదల శాఖలోని సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్(సీడీవో), హైడ్రాలజీ విభాగాల్లో సోదాలు చేసి, కాళేశ్వరంతో ముడిపడి ఉన్న ఫైళ్లను స్వాధీనం

మిగతా 2వ పేజీలో...

టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌గా

రిటైర్డ్ డీజీపీ!

మాజీ ఐపీఎస్ పేరును గవర్నర్ ఆమోదం కోసం పంపిన ప్రభుత్వం

విదేశీ పర్యటన నుంచి రాగానే టీఎస్‌పీఎస్సీపై దృష్టి పెట్టిన సీఎం

చైర్మన్ పదవికి 50కి పైగా దరఖాస్తులు.. సభ్యుల పదవులకు 320 దరఖాస్తులను పరిశీలించిన సెర్చ్ కమిటీ

హైదరాబాద్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) చైర్మన్‌గా రిటైర్డ్ డీజీపీని నియమించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. ఐపీఎస్ అధికారిగా పనిచేసిన ఆయన ఎంపిక ద్వారా నిరుద్యోగుల్లో నమ్మకాన్ని ఏర్పరచడంతో పాటు నియామక ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించడానికి అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. చైర్మన్‌గా ఆయన పేరును ప్రతిపాదిస్తూ ఆమోదం కోసం గవర్నర్‌కు పంపించినట్లు సమాచారం. గవర్నర్ ఆమోదించిన వెంటనే ఆయన చైర్మన్‌గా నియమితులు కానున్నారు. డీజీపీగా పనిచేసి రిటైరైన వారిలో 62 ఏళ్లలోపు ఉన్న మాజీ అధికారి మహేందర్ రెడ్డి మాత్రమే ఉన్నారు. చైర్మన్ పోస్టుకు ఆయన పేరునే ప్రభుత్వం ఎంపిక చేసినట్లుగా తెలుస్తోంది. విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీఎస్‌పీఎస్సీ చైర్మన్ పదవి భర్తీపై దృష్టి పెట్టారు. చైర్మన్‌తో పాటు

మిగతా 2వ పేజీలో...

మెట్రో రెండోదశకు ఓకే

విస్తరణకు రూట్‌మ్యాప్ ఖరారు చేసిన ప్రభుత్వం
70 కిలోమీటర్ల మార్గం నిర్మించేలా ప్రణాళికలు
29 కిలోమీటర్లతో నాగోలు-ఎయిర్‌పోర్టు కారిడార్
మైలార్‌దేవ్‌పల్లి నుంచి ప్రతిపాదిత హైకోర్టు వరకు
రాయదుర్గం నుంచి అమెరికన్ కాన్సులేట్ వరకు
మియాపూర్ నుంచి పటాన్‌చెరు వరకు పొడిగింపు
పాతబస్తీ మార్గం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక
మరో 3 నెలల్లో డీపీఆర్‌లు: ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

హైదరాబాద్/హైదరాబాద్ సిటీ, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణకు రూట్ మ్యాప్ ఖరారైంది. సుమారు 70 కిలోమీటర్ల మేర మెట్రోను విస్తరించేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందుకోసం గత ప్రభుత్వ హయాంలో రూపొందించిన పాత ప్రణాళికలను రద్దు చేసి.. నూతన ప్రణాళికలకు ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఫేజ్-2 విస్తరణకు రూట్ మ్యాప్‌ను అధికారులు రూపొందించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టును, నూతనంగా హైకోర్టు భవనం నిర్మించే రాజేంద్రనగర్‌ను కూడా కలుపుతూ నగరం నలుమూలలను అనుసంధానం చేసేలా ఈ రూట్ మ్యాప్‌ను తయారు చేశారు. దీని ప్రకారం.. మెట్రో రెండో దశలో కారిడార్-2 కింద పాతబస్తీలో ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు 5.5 కిలోమీటర్లు, ఫలక్‌నుమా నుంచి చాంద్రాయణగుట్ట క్రాస్‌రోడ్డు వరకు 1.5 కిలోమీటర్ల మేర నూతన మార్గాన్ని ప్రతిపాదించారు. ఇక కారిడార్-4 సూపర్‌లైన్‌లో

మిగతా 10వ పేజీలో...

https://instastoryviewer.net/ https://instagramvideodownloader.net/ https://snapfrom.com

సమావేశంలో కోదండ రెడ్డి, రేమండ్ పీటర్, సునీల్ తదితరులు

ఆర్వోఆర్ చట్టాన్ని సవరించాలి

అనివార్యమని అభిప్రాయపడ్డ ధరణి కమిటీ

రేపు కలెక్టర్లతో భేటీ కావాలని నిర్ణయం

హైదరాబాద్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ధరణి పోర్టల్‌ను సవరించాలంటే.. ముందుగా ప్రస్తుతం అమల్లో ఉన్న 'రికార్డ్ ఆఫ్ రైట్ (ఆర్వోఆర్) 2020' చట్టాన్ని సవరించాల్సిన అవసరముందని ధరణి కమిటీ బలంగా అభిప్రాయపడింది. గత సర్కారు తెచ్చిన ధరణి ప్రక్షాళనకు ఏర్పాటైన కమిటీ సోమవారం మూడోసారి సమావేశమైంది. ధరణి కమిటీ కన్వీనర్, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్ అధ్యక్షతన.. సభ్యులు ఎం.సునీల్‌కుమార్, మాజీ సీసీఎల్‌ఏ రేమండ్ పీటర్, కోదండరెడ్డి, మధుసూదన్‌తోపాటు సీఎంఆర్వో ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.లచ్చిరెడ్డి సీసీఎల్‌ఏలో భేటీ అయి బాధితుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా.. దరఖాస్తుల ఫ్లో ఎలా ఉంటుందో ధరణి సాంకేతిక బృందం ప్రజెంటేషన్ ఇచ్చింది. ధరణిలో చేయాల్సిన మార్పులు, భూసమస్యల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుపుతూ 13 సిఫారసులతో కూడిన లేఖను చాడ వెంకట్‌రెడ్డి కమిటీకి అందించారు. ఆయనతోపాటు.. భూదాన్ బోర్డు మాజీ సెక్రటరీ రాజేందర్‌రెడ్డి ఇచ్చిన సలహాలు, సూచనలను కూడా కమిటీ సభ్యులు స్వీకరించారు. కాగా.. ధరణిలో ఉన్న మాడ్యూళ్లను ఇప్పటికే అధ్యయనం చేసి, అందులో ఎక్కువగా ఉన్న సమస్యలను ప్రాథమికంగా గుర్తించి, ఆర్వోఆర్ 2020 చట్టం సవరణ అనివార్యమనే నిర్ణయానికి వచ్చిన కమిటీ సభ్యులు.. బుధవారం కలెక్టర్లతో సమావేశం కావాలని నిర్ణయించారు. అనంతరం క్షేత్రస్థాయి అధ్యయనానికి రోజుకు రెండు జిల్లాల చొప్పున పర్యటించి.. ప్రతి జిల్లాలో ఆర్డీవో, తహసీల్దారు, డిప్యూటీ తహసీల్దారు, ఆర్ఐ తదితర అధికారులతో మాట్లాడి రెవెన్యూ సమస్యలను తెలుసుకోనున్నారు. స్వల్పకాలిక, దీర్ఘకాలిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి మధ్యంతర నివేదికలను ప్రభుత్వానికి అందజేయనున్నారు.

లొసుగులను సరిచేయడంపైనే..

ధరణి పోర్టల్‌లో ఉన్న లొసుగులను ఎలా సరిచేయాలనే అంశంపైనే తాము పనిచేస్తున్నట్టు ధరణి కమిటీ సభ్యుడు, మాజీ సీసీఎల్‌ఏ రేమండ్ పీటర్ తెలిపారు. దీనిపై కొందరు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్లతో మాట్లాడుతామని ఆయన వెల్లడించారు. సోషల్ మీడియా ద్వారా సూచనలు ఇచ్చేవారిని కూడా ఆహ్వానిస్తున్నామని చెప్పారు. "ధరణి సమస్యల వ్యవహారం మొత్తం అగ్రికల్చర్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, రెవెన్యూ శాఖలతో ముడిపడింది. అందుకే వారితోనూ మాట్లాడుతాం. అసైన్డ్, పీవోటీ లిస్ట్, ఈనామ్, వక్ఫ్, ఎండోమెంట్, భూదాన్.. ఇలా చాలా వాటిలో సమస్యలు ఉన్నాయి. ధరణి లేదా మరే ఇతర సాఫ్ట్‌వేర్ అయినా సరే.. ఏదైనా అప్లికేషన్‌ను ఆమోదించినా, తిరస్కరించినా దరఖాస్తుదారుడికి సమాచారం తెలియాలి. ప్రతిదీ సర్వర్లో నిక్షిప్తం కావాలి. ధరణిలో అలాంటి వ్యవస్థ ఉందా? లేదా? అన్నది పరిశీలిస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు. మరో సభ్యుడు, భూచట్టాల నిపుణులు సునీల్‌కుమార్ మాట్లాడుతూ.. భూమి సమస్యలు భావోద్వేగాలతో కూడుకున్నవి, సంక్లిష్టమైనవని అభిప్రాయపడ్డారు. వాటిని త్వరగా పరిష్కరించేందుకే తాము అధ్యయనాన్ని వేగవంతం చేశామని.. వాటి మూలాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. భూ పరిపాలనలోనూ అనేక మార్పులు చేపట్టేందుకు తాము సిఫారసులు చేస్తామని.. అవగాహన కలిగిన వారిని సంప్రదించి, తుది నివేదిక ఇవ్వడానికి ముందే మధ్యంతర సిఫారసులు కూడా ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. ధరణి నిర్వహణను విదేశీ కంపెనీకి ఇవ్వడం పొరపాటే అని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తించారని.. ఆయన మొదటి సమీక్షలోనే ఈ అంశాన్ని లేవనెత్తారని కమిటీ సభ్యుడు, కాంగ్రెస్ కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి గుర్తుచేశారు. అక్రమ భూ లావాదేవీల విషయాలను కూడా తాము పరిశీలిస్తున్నామని.. ధరణిలో లోపాల కారణంగా లక్షల మంది రైతులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు.

రాహుల్ గాంధీ యాత్రపై దాడులు దారుణం!

అసోంలో బీజేపీ గూండాల దాడిని ఖండిస్తున్నా.. ఆ పార్టీ నేతలు ఇలాంటివి మానుకోవాలి

టీపీపీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

హైదరాబాద్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): భారత్ జోడో న్యాయ యాత్రలో భాగంగా అసోంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నిర్వహిస్తున్న యాత్రపైన బీజేపీ గూండాలు దాడి చేసేందుకు ప్రయత్నించడం దారుణమని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి అన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. దేశంలో విద్వేషాలు కాదు.. ప్రేమ పెంపొందాలని, బాధితులకు న్యాయం జరగాలని రాహుల్ న్యాయయాత్ర చేస్తుంటే.. బీజేపీ నేతలు అడ్డుకునే ప్రయత్నం చేయడం సిగ్గు చేటని సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాస్వామ్యయుత రాహుల్ న్యాయయాత్రతో ప్రజల్లో మార్పు వస్తోందని, దాన్ని చూసి భయపడే.. బీజేపీ నేతలు దాడులు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. దేశంలో ఇలాంటివి జరగడం మంచిది కాదని హితవు పలికారు. దేశంలో ప్రజలకు అందుబాటులో లేకుండా బీజేపీ పాలన కొనసాగుతోందని విమర్శించారు. దేశంలోని అన్ని కులాలు, మతాలకు చెందిన ప్రజలంతా అన్నదమ్ముల్లాగా ప్రేమతో.. ఒక్కటిగా ఉండాలని రాహుల్ గతంలోనూ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర చేశారని జగ్గారెడ్డి గుర్తు చేశారు. మణిపూర్‌లో రెండు వర్గాల మధ్య జరిగిన హింసాత్మక ఘటనలు, వాటిని అరికట్టడంలో మోదీ ప్రభుత్వ వైఫల్యంపై రాహుల్ ప్రశ్నించడం ఓర్చుకోలేకపోతున్నారన్నారు. దేశ వ్యాప్తంగా బీజేపీ ప్రభుత్వం కొనసాగిస్తున్న దౌర్జన్యాలను ఎండగట్టి.. ప్రజలను మేల్కొలిపేందుకు న్యాయ యాత్ర చేస్తున్నట్లు వెల్లడించారు. దేశ ప్రజలంతా ఐకమత్యంగా ఉండాలని, వారిలో ఒక మనోధైర్యం నింపాలని తన యాత్ర ద్వారా రాహుల్ ప్రయత్నిస్తుంటే.. బీజేపీ నాయకులు కుట్రలతో అడ్డుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఆ పార్టీ నేతలు ఇలాంటి పద్ధతులు మానుకోవాలని హితవు పలికారు.

మెట్రో రెండో దశకు ఓకే

(మొదటి పేజీ తరువాయి)

మైలార్‌దేవపల్లి- ఆరాంగఢ్, రాజేంద్రనగర్ వద్ద ప్రతిపాదించిన నూతన హైకోర్టు స్థలం వరకు మెట్రో సేవలను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇదే కారిడార్ కింద.. నాగోలు నుంచి ఎల్‌బీనగర్‌కు, అక్కడి నుంచి చాంద్రాయణగుట్ట క్రాస్‌రోడ్డు, మైలార్‌దేవ్‌పల్లి, పీ7 రోడ్డు మీదుగా శంషాబాద్ విమానాశ్రయం వరకు 29 కిలోమీటర్ల మేర నూతన మార్గాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇక కారిడార్-5లో రాయదుర్గం నుంచి అమెరికన్ కాన్సులేట్ వరకు సుమారు 8 కిలోమీటర్ల మేర నూతన మార్గాన్ని ప్రతిపాదించారు. కారిడార్-6లో మియాపూర్ నుంచి బీహెచ్‌ఈఎల్ మీదుగా పటాన్‌చెరు వరకు 14 కిలోమీటర్ల మేర నూతన మార్గాన్ని ఏర్పాటు చేయనున్నారు.

47 రోజుల్లోనే అమల్లోకి ప్రణాళిక..

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన 47 రోజుల్లోనే మెట్రో రెండో దశ ప్రణాళికను అమల్లోకి తెచ్చింది. మెట్రో మొదటి దశలో రూ.14,132 కోట్లతో 72 కిలోమీటర్ల పనులను ప్రతిపాదించగా.. 69.2 కిలోమీటర్లను పూర్తిచేశారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో చేపట్టిన పనులను 2017లో పూర్తి చేశారు. ఎల్‌బీనగర్-మియాపూర్, జేబీఎస్-ఎంజీబీఎస్, నాగోలు-రాయదుర్గం కారిడార్లలోని 57 స్టేషన్ల గుండా ప్రతిరోజూ 1028 సర్వీసులను నడిపిస్తున్నారు. ఈ మేరకు రోజుకు సగటున 4.80 లక్షల నుంచి 5.10 లక్షల మంది వరకు ప్రయాణిస్తున్నారు. అయితే నగరంలో జనాభా రోజురోజుకూ పెరిగిపోతున్న తరుణంలో మెట్రో విస్తరణపై గత బీఆర్ఎస్ ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా రెండో దశ కింద రాయదుర్గం-శంషాబాద్ ఎయిర్‌పోర్టు (31 కిలోమీటర్లు), బీహెచ్ ఈఎల్-లక్డీకపూల్ మధ్య (26 కిలోమీటర్లు), నాగోలు- ఎల్‌బీనగర్ మధ్య (5 కిలోమీటర్లు) పనులు ప్రతిపాదించారు. ఇందులో రాయదుర్గం-శంషాబాద్ ఎయిర్‌పోర్టు పనులను ప్రభుత్వమే సొంతంగా చేపడతామని ప్రకటించి రూ.6,250 కోట్లను మంజూరు చేసింది. పనులకు సంబంధించి 2022 డిసెంబర్ 9న అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేశారు. అయితే కాంట్రాక్టర్ ఎంపికలో జాప్యం జరగడం, ఈలోగా అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయి ప్రభుత్వం మారడంతో పనులకు బ్రేక్ పడింది.

ప్రజా రవాణాకు పెద్దపీట..

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపాదించిన మెట్రో రెండో దశ పనుల్లో కొంతభాగం రియల్టర్లు, రాజకీయ నాయకులకే ప్రయోజనం చేకూరేలా ఉన్నాయని కాంగ్రెస్ ఆరోపించింది. ఇలా కాకుండా.. ప్రజా రవాణాకు ఆమోదయోగ్యమైన మార్గంలో మెట్రోను విస్తరిస్తామని నూతన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు గత డిసెంబరు 7న పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత 13న మెట్రో అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఎయిర్‌పోర్టు మార్గాన్ని రాయదుర్గం నుంచి కాకుండా పాతబస్తీ నుంచి చాంద్రాయణగుట్ట మీదుగా మళ్లించే విధంగా ఆలోచించాలని సూచించారు. ఈ నెల 2న మరోసారి మెట్రో విస్తరణపై చర్చించారు. పాతబస్తీ నుంచి ఎల్‌బీనగర్ మీదుగా సవరించిన ఎయిర్‌పోర్టు అలైన్‌మెంట్ కోసం ట్రాఫిక్ అధ్యయనాలు, డీపీఆర్‌లను త్వరగా పూర్తి చేయాలని, లక్డీకపూల్-జల్‌పల్లి-మామిడిపల్లి స్ట్రెచ్‌లో మెట్రోలో కొంత భాగాన్ని వేసే విషయంపై సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. సీఎం సూచించిన మార్గాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించిన అధికారులు రూట్‌మ్యాప్‌ను ఇటీవల అందించగా.. ప్రభుత్వం దానికే ఆమోదముద్ర వేసింది. ఏడు మార్గాల్లో 70 కిలోమీటర్ల పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

కొత్త రూట్‌మ్యాప్ ఇదే..

- **కారిడార్-2:** ఎంజీబీఎస్ మెట్రో స్టేషన్ నుంచి ఫలక్‌నుమా వరకు (5.5 కిలోమీటర్లు)
- **కారిడార్-2:** ఫలక్‌నుమా నుంచి చాంద్రాయణ గుట్ట క్రాస్ రోడ్డు వరకు(1.5 కిలోమీటర్లు)
- **కారిడార్-4:** నాగోల్ మెట్రో స్టేషన్ నుంచి ఎల్‌బీనగర్ మెట్రో స్టేషన్ వరకు, అక్కడి నుంచి చాంద్రాయణ గుట్ట క్రాస్ రోడ్డు, మైలార్‌దేవ్‌పల్లి, పీ7 రోడ్డు నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు.(29 కిలోమీటర్లు)
- **కారిడార్-4:** మైలార్‌దేవ్‌పల్లి నుంచి ఆరాంగఢ్ మీదుగా రాజేంద్రనగర్‌లో ప్రతిపాదించిన హైకోర్టు ప్రాంగణం వరకు (4 కిలోమీటర్లు)
- **కారిడార్-5:** రాయదుర్గం మెట్రో స్టేషన్ నుంచి బయోడైవర్సిటీ జంక్షన్, నానక్‌రాంగూడ జంక్షన్, విప్రో జంక్షన్, అమెరికన్ కాన్సులేట్ (ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్) వరకు.(8 కిలోమీటర్లు)
- **కారిడార్-6:** మియాపూర్ మెట్రో స్టేషన్ నుంచి బీహెచ్‌ఈఎల్ మీదుగా పటాన్‌చెరు వరకు(14 కిలోమీటర్లు)
- **కారిడార్-7:** ఎల్‌బీనగర్ మెట్రో స్టేషన్ నుంచి వనస్థలిపురం, హయత్‌నగర్ వరకు (8 కిలోమీటర్లు)

నగరం నలుమూలలకూ మెట్రో..

నగరంలో మొదటి దశలో ఇప్పటికే 69.2 కిలోమీటర్ల మార్గంలో మెట్రో రైళ్లు నడుస్తున్నాయి. అయితే వీటికి అనుసంధానంగా రెండో దశలో ప్రతిపాదించిన పనులను పూర్తి చేయడం ద్వారా నగరం నలుమూలలా మెట్రో రవాణా ఏర్పడే అవకాశం ఉంటుంది. ఉదాహరణకు నాగోలు-ఎల్‌బీనగర్ రూట్‌ను కలపడం ద్వారా అటు రాయదుర్గం నుంచి, మియాపూర్ నుంచి రాకపోకలు సులువుగా ఉంటాయి. అలాగే ఎల్‌బీనగర్-వనస్థలిపురం-హయత్‌నగర్ వరకు, పాతబస్తీ నుంచి వయా చాంద్రాయణగుట్ట మీదుగా రైలును తీసుకెళ్లడంతో పరిసర ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. కొత్తగా మైలార్‌దేవ్‌పల్లి నుంచి ప్రతిపాదిత హైకోర్టు వరకు ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించడంతో మెట్రో శివారు వరకు చేరుతోంది. ఇదిలా ఉండగా, కొత్త మెట్రో డీపీఆర్‌ల తయారీ శరవేగంగా జరుగుతోందని, మరో మూడు నెలల్లో డీపీఆర్‌లు సిద్ధం చేస్తామని మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.

సినీజగమంతా రామమయం

ప్రస్తుతం ఎలివేషన్స్ ట్రెండ్ నడుస్తోంది. డైలాగులతో, కెమెరా ట్రిక్కులతో హీరోను ఓ సూపర్ నాచురల్ పవర్‌లా చూపించడం నేటి దర్శకులకు పరిపాటైపోయింది. అసలు ఈ ఎలివేషన్ అనే దానికి విత్తనం ఎక్కడ పడిందో ముందు తెలుసుకుందాం. హీరో కేరక్టర్‌ని ఆకాశమంత ఎత్తులో చూపించే ప్రక్రియ రామాయణకావ్యం నుంచి మొదలైంది. దానికి నాంది పలికింది వాల్మీకి. 'రామాయణం'లో 'మారీచ ఉవాచ' చదివిన వాళ్లకు ఎలివేషన్ అంటే ఏంటో అర్థమవుతుంది. ఓ విధంగా రాముడికి వాల్మీకి ఇచ్చినంత ఎలివేషన్ ఆ తర్వాత ఏ కథల్లోనూ కావ్యాల్లోనూ, ఏ సినిమాల్లోనూ ఇప్పటికీ ఎవరూ ఇవ్వలేకపోయారన్నది వాస్తవం. అందుకే ఇప్పటికీ హీరో అనే పదానికి నిర్వచనం అంటే శ్రీరాముడే.

పూర్తి కథనం ఈ-పేపర్‌లో...

మాట విలువ చెప్పే బాలరాజు

'బిగ్‌బాస్' సోహైల్ హీరోగా శ్రీ కోనేటి దర్శకత్వంలో రూపుదిద్దుకున్న 'బూట్ కట్ బలారాజు' చిత్రం ఫిబ్రవరి 2న విడుదల కానుంది. ఎం.డి. పాషా ఈ సినిమాకు నిర్మాత. ఈ చిత్రం ట్రైలర్‌ను ఆదివారం జరిగిన కార్యక్రమంలో విడుదల చేశారు.ఈ వేడుకలో సోహైల్ మాట్లాడుతూ 'నేను 'బిగ్‌బాస్' నుంచి బయటకు రాగానే నాతో సినిమా చేస్తానని పాషా భాయ్ చెప్పారు. ఈ సినిమా కోసం బాగా కష్టపడ్డాం. భీమ్స్ అన్న ఈ సినిమాకు మంచి పాటలు ఇచ్చారు. టీమ్ అందరికీ ధన్యవాదాలు' అని చెప్పారు. హీరో శివాజీ మాట్లాడుతూ 'సోహైల్‌లో మంచి తపన ఉంది. పరిశ్రమలో తప్పకుండా నిలబడతాడు. ఎదుగుతున్న నటుడిని అందరూ ప్రోత్సహించాలి' అన్నారు. దర్శకుడు శ్రీ కోనేటి మాట్లాడుతూ 'మంచి వినోదాత్మక చిత్రం ఇది. మాటకి ఉన్న విలువ, గౌరవం గురించి ఈ చిత్రంలో చెబుతున్నాం' అన్నారు. 'కంటెంట్ ఉన్న ప్రతి సినిమా హిట్ అవుతుంది. రెండున్నర ఏళ్లుగా ఈ సినిమా కోసం హార్డ్ వర్క్ చేశాం. తప్పకుండా ప్రేక్షకులకు నచ్చుతుంది. అందరినీ ఎంటర్‌టైన్ చేస్తుంది' అన్నారు నిర్మాత బెక్కం వేణుగోపాల్. 'బిగ్‌బాస్' ఏడు సీజన్ల స్టార్స్‌తో పాటు చిత్ర యూనిట్ సభ్యులంతా పాల్గొన్న ఈ వేడుక గ్రాండ్‌గా జరిగింది.

నవ్య | చిత్రజ్యోతి

జై హనుమాన్ ప్రారంభం

'హనుమాన్' వేడి ఇంకా చల్లారకముందే ఆ సినిమాకు సీక్వెల్‌ని ప్రకటించేశారు దర్శకుడు ప్రశాంత్‌వర్మ. ఈ సినిమాకు 'జై హనుమాన్' అని నామకరణం చేశారు. ఈ సినిమా ప్రీప్రొడక్షన్ వర్క్‌ను అయోధ్య బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్టామహోత్సవం సందర్భంగా సోమవారం మొదలుపెట్టారు. హైదరాబాద్‌లోని హనుమాన్ ఆలయంలో యాగంలో పాల్గొని, స్క్రిప్ట్‌ని హనుమంతుని పాదాలదగ్గర ఉంచి ప్రీప్రొడక్షన్ వర్క్‌ని లాంఛనంగా ప్రారంభించారు దర్శకుడు ప్రశాంత్ వర్మ. ఈ సందర్భంగా ఓ పోస్టర్‌ని కూడా విడుదల చేశారు. ప్రముఖ సాంకేతిక నిపుణులు పనిచేయనున్న ఈ సినిమాకి సంబంధించిన నటీనటుల వివరాలు తెలియాల్సి ఉంది.

రామం రాఘవం

నటుడు ధన్‌రాజ్ దర్శకునిగా పరిచయమవుతున్న చిత్రానికి 'రామం రాఘవం'. అనే పేరును ఖరారు చేశారు. అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం మేకర్స్ టైటిల్‌తోపాటు ఫస్ట్ లుక్‌ని విడుదల చేశారు. సముద్రఖని ప్రధాన పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి పృథ్వీ పోలవరపు నిర్మాత. ఇందులో తండ్రీకొడుకులుగా సుముద్రఖని, ధన్‌రాజ్ కనిపిస్తారని, ఇప్పటివరకూ చూడని కొత్త కథాంశంతో ఈ సినిమా రూపొందుతోందని నిర్మాత తెలిపారు. 'విమానంఫేం శివప్రసాద్ యానాల కథ అందిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: అరుణ్ చిలువేరు, కెమెరా: దుర్గాప్రసాద్. తెలుగు, తమిళభాషల్లో ఒకేసారి ఈ చిత్రం విడుదల కానుంది.

మళ్లీ టీఆర్ఎస్?

నెలాఖరులోపు గులాబీ పార్టీ అధినేత కేసీఆర్ కీలక నిర్ణయం

- **లోక్‌సభ ఎన్నికలకు పార్టీ అభ్యర్థులు ఎవరన్నదానిపై కూడా**
- **బీఆర్ఎస్‌ను టీఆర్ఎస్‌గా మార్చడంపై తీవ్రంగా సమాలోచన**
- **లోక్‌సభ సన్నాహక సమావేశాల్లో కార్యకర్తల డిమాండ్ ఇదే**
- **కేడర్ లేవనెత్తిన విషయాలు ఎప్పటికపుడు కేసీఆర్ దృష్టికి**
- **కొందరు ఎమ్మెల్యేలు చిన్నచూపు చూశారని శ్రేణుల ఆవేదన**

హైదరాబాద్, జనవరి 22(ఆంధ్రజ్యోతి): పార్టీ పేరును టీఆర్ఎస్‌గా మార్చడం సహా బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ త్వరలో కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఈ నెలాఖరు లోపు ముఖ్య నేతలతో సమావేశమై.. లోక్‌సభ నియోజకవర్గాల సమీక్ష సందర్భంగా కార్యకర్తలు చేసిన సూచనలు, వారు లేవనెత్తిన సమస్యల పరిష్కారం, పార్టీ కమిటీల ఏర్పాటు, భవిష్యత్ కార్యాచరణపై కేసీఆర్ స్పందిస్తారని సమాచారం. లోక్‌సభ ఎన్నికల అభ్యర్థులు ఎవరన్నది కూడా తేల్చనున్నారని బీఆర్ఎస్ ముఖ్యులు పేర్కొంటున్నారు. ఈ నెల 9న మొదలై సోమవారం వరకు జరిగిన లోక్‌సభ నియోజకవర్గాల సమీక్షలో కార్యకర్తల సూచనలను ముఖ్య నాయకులు ఏ రోజుకా రోజు కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లారు. వీటిలో.. అధికారంలో ఉండగా కార్యకర్తలకు ఎమ్మెల్యేల వేధింపులు, విస్మరించడం వంటి వాటిని గులాబీ బాస్ సీరియస్‌గా తీసుకున్నట్లు సమాచారం. అభ్యర్థులను ఓడించిన నాయకులు, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డవారిపై వేటు వేయాలని కార్యకర్తలు చేసిన డిమాండ్లపై కేసీఆర్ దృష్టిసారించినట్లు తెలుస్తోంది. గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ కమిటీల ఏర్పాటు పైనా కసరత్తు చేస్తున్నట్లు చెబుతున్నారు. కాగా, ఉద్యమ పార్టీగా ప్రారంభమైన టీఆర్ఎస్‌ను.. బీఆర్ఎస్‌గా ఎందుకు మార్చారని దాదాపు అన్ని లోక్ సభ నియోజకవర్గాల కార్యకర్తలు సమీక్షల సందర్భంగా ప్రశ్నించారు. ప్రజలకు దూరం కావడానికి ఇది కూడా ఓ కారణమని కొందరు అభిప్రాయపడ్డారు. మళ్లీ టీఆర్ఎస్‌గా మారిస్తేనే బతికి బట్టకడతామని స్పష్టం చేశారు. దీనిని కేసీఆర్ దృష్టికి తీసుకువెళతామని కేటీఆర్, హరీష్ సహా ముఖ్య నేతలు పేర్కొన్నారు. కాగా, పార్లమెంటు ఎన్నికల్లో ఆశించినట్లు ఫలితాలు దక్కితే బీఆర్ఎస్‌గానే కొనసాగించాలని లేదంటే టీఆర్ఎస్‌గా మార్చాలని పేరు మార్పుపై మరో వాదన కూడా వినిపిస్తోంది. మరోవైపు చేవెళ్ల, కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థులను ఇప్పటికే ప్రకటించారు. మిగిలిన స్థానాలపై త్వరలో స్పష్టత రానుంది.

గోడు వెళ్లబోసుకున్న కేడర్

పనిచేసేవారికి ఇకనైనా ప్రాధాన్యమివ్వాలని, క్షేత్రస్థాయి పరిస్థితులు గుర్తించి.. పార్టీని పటిష్టం చేయాలని పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు సమీక్ష సమావేశాల్లో కోరారు. "కొందరు ఎమ్మెల్యేలు ఎన్నికలప్పుడు తప్ప.. అధికారంలో ఉన్న పదేళ్లు చిన్నచూపు చూశారు. పార్టీ పెద్దలకు చెప్పుకునే చాన్స్ దక్కలేదు. గెలుపునకు కష్టపడినవారిని విస్మరించి ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యం ఇవ్వడం ఏం పద్ధతి..? గ్రూపులతో కేడర్‌కు లీడర్‌కు మధ్య దూరం పెరిగింది" అంటూ కేటీఆర్, హరీశ్ ముందే ముఖ్య కార్యకర్తలు తేల్చిచెప్పారు. ఉద్యమకారులకు గుర్తింపే లేదని, ఉద్యమ ద్రోహులకు పదవులు ఇచ్చారని వ్యాఖ్యానించారు. ఇలాంటి సమీక్షలు ఎప్పుడో చేయాల్సిందని అభిప్రాయపడ్డారు. సంస్థాగత పటిష్ఠంపై అధిష్ఠానం ఏమాత్రం దృష్టిపెట్టలేదని.. గ్రామ, మండల, జిల్లా కమిటీల నియామకంలో విఫలమైందని నిందించినట్లు తెలిసింది. కాగా, ఫిబ్రవరి మొదటి వారంలో అసెంబ్లీ స్థానాలవారీ సమావేశాలు నిర్వహిస్తామని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తమ ఓట్లు పద్ధతిగా కాంగ్రెస్‌కు మళ్లించి ఆ పార్టీ గెలుపునకు సహకరించిందని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. పార్లమెంటు ఎన్నికల్లో కూడా అవి రెండూ కలోసే బీఆర్ఎస్‌ను ఎయిర్కోనున్నాయని, ఈ కుట్రను కార్యకర్తలు ఎండగట్టాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పేరిట కేసీఆర్ దేశవ్యాప్తంగా తిరిగితే బలోపేతం అవుతారన్న భయంతోనే మోదీ కాంగ్రెస్‌కు సహకరించారన్నారు. రాహుల్ కంటే కేసీఆర్‌ను ఎదుర్కోవడం కష్టమని మోదీ తెలంగాణలో కాంగ్రెస్‌కు అండగా ఉన్నారని ఆరోపించారు.

చెల్లి ఎంగేజ్‌మెంట్.. అక్క డాన్స్

హీరోయిన్ సాయి పల్లవి చెల్లెలు పూజా కన్నన్ వివాహం ఆమె చిరకాల మిత్రుడు, ప్రియుడు వినీత్‌తో జరగనుంది. వీరి నిశ్చితార్థ వేడుక మిత్రులు, కుటుంబ సభ్యుల మధ్య జరిగింది. వినీత్‌తో రిలేషన్‌లో ఉన్న సంగతిని పూజ సోషల్ మీడియా ద్వారా వెల్లడించిన వారం రోజులకే ఈ వేడుక జరగడం గమనార్హం.. పూజ కూడా నటే. ఓ తమిళ చిత్రంతో ఆమె నటిగా అరంగేట్రం చేశారు. నిశ్చితార్థ వేడుకలో కాబోయే వధూవరులతో కలసి సాయి పల్లవి డాన్స్ చేసిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

ప్రేమలో.. ఎమోషన్స్

చందు కోడూరి నటిస్తూ దర్శకత్వం వహించిన చిత్రం 'ప్రేమలో', చరిష్మా శ్రీకర్ హీరోయిన్. ఈ నెల 26న విడుదల కానుంది. రాజేశ్ కోడూరి నిర్మాత. ఈ సినిమా ట్రైలర్‌ను నటుడు శివాజీ రాజా సోమవారం జరిగిన ప్రెస్‌మీట్‌లో విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ 'దర్శకుడు పడిన కష్టానికి మంచి పేరు వస్తుంది. ఇలాంటి చిత్రాలను తప్పకుండా ఆదరించాలి' అని కోరారు. హీరో, దర్శకుడు చందు మాట్లాడుతూ 'తెలుగులో ఇప్పటి వరకూ ఎవరూ ట్రై చేయని కథ తీసుకున్నాను. సహజంగా ఉండేలా తీర్చిదిద్దాను. ఇది ప్రేమకథే. అయినా మంచి ఎమోషన్స్ ఉన్నాయి. కథలో బలం ఉంది కనుక ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకం ఉంది. మా అన్నయ్య నిర్మాతగా మారి ఈ సినిమా కోసం బాగా ఖర్చు పెట్టారు. ఓ మేనేజర్‌గా ఎంతో కష్టపడ్డారు. టీమ్‌లో అందరి సహకారంతో సినిమా పూర్తి చేశాం. ఈ చిత్రం హిట్ అయితే మరిన్ని సినిమాలు తీస్తాను. అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవం రోజునే మా సినిమా ట్రైలర్ విడుదల కావడం ఆనందంగా ఉంది. జై శ్రీరామ్' అన్నారు.

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/XbcbM4V లో చదవండి.

అయోధ్యలో రామాలయ నిర్మాణం
మెజారిటీ వాదానికి నిదర్శనం: పాక్

ఇస్లామాబాద్, న్యూఢిల్లీ, జనవరి 22: అయోధ్యలో రామాలయ నిర్మా